

# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

గురువారం | 16 | మే | 2024    పేజీలు: 3


## యువత అన్ని రంగాల్లో రాణించాలి

### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



నార్కట్ పల్లి మే 15( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ ఫిల్టర్ కాఫీను బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సట్టు సత్తయ్య, జేరిపోతుల భరత్ గౌడ్, యానాల రామ్ రెడ్డి, ఐత రాజు వెంకన్న, లింగాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణకు బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం

### నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నల్లగొండ మే 15(ప్రజాజ్యోతి): వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణకు బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేశాం నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన వెల్లడి చేశారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక నిర్వహణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న 12 జిల్లాల ఏఆర్‌వోలు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ శాసన మండలి ఉప ఎన్నికలో బ్యాలెట్ బాక్స్ లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ పై పలు సూచనలు చేశారు. శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణకు సరిపడా బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అనుమతులు, ఎన్నికల ప్రచారం, ఎన్నికల ర్యాలీలు, అభ్యర్థులు పాటించాల్సిన విషయాలపై, పాటించకూడని అంశాలపై అభ్యర్థులకు బుధవారం జరిగిన సమావేశంలో అవగాహన కల్పించామని రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఎన్నికల సంఘం అధికారులకు తెలిపారు. బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ లకు సంబంధించి ఏఆర్వోలు ..మిగతా 2లో



పట్టబద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

### పట్టబద్రుల శాసనమండలి ఉప ఎన్నిక జిల్లా సాధారణ పరిశీలకులు రాహుల్ బోజ్జ

నల్లగొండ మే 15(ప్రజాజ్యోతి): వరంగల్- ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని పట్టబధ్రుల శాసనమండలి ఉప ఎన్నిక జిల్లా సాధారణ పరిశీలకులు రాహుల్ బోజ్జ అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంఎల్‌సి ఉప ఎన్నికలో పోటీలో ఉన్న అభ్యర్థుల తో సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సులభంగా తీసుకోవద్దని, తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీచేసిన సూచనలు, నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించి ఒకటికి రెండ సార్లు చదువుకోవాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం ..మిగతా 2లో

## భారీ మెజార్టీతో రఘువీర్ గెలుపు



**కేంద్రం లో, రాష్టం లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ వే.. పదవుల్లో వున్నా లేకున్నా.. తానెప్పుడు ప్రజల్లో వున్నాడు**

**కుందూరు జానారెడ్డి**

మిర్యాలగూడ, మే 15, ( ప్రజా జ్యోతి ):నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని సీఎల్పీ మాజీ నేత, కాంగ్రెస్ కురు వృద్ధులు కుందూరు జానారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలన పై ప్రజలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారని, ఇండియా కూటమి అధికారం లోకి రావటం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ స్థానాలలో కాంగ్రెస్ గెలుస్తుందని జోష్యం చెప్పారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోటని, టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఎంపీగా ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలిచాడని అన్నారు. తప్పుడు విధానాల వల్ల బిఆర్ఎస్ ప్రజాదరణ కోల్పోయిందని, కార్యకర్తల కృషి కాంగ్రెస్ పాలన తీరు తో రఘువీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిచి రికార్డు సృష్టిస్తారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మొట్టమొదట నల్లగొండ ..మిగతా 2లో

# ఈ నెల 19 న మిర్యాలగూడలో అజీమిస్ షాన్ జల్సా

మిర్యాలగూడ, మే 15, (ప్రజాజ్యోతి): ఈ నెల 19 న ఆదివారం మిర్యాలగూడలో ఉస్మానియా మజిద్ లో మౌలానా అతికుర్ రహమాన్ ఆధ్వర్యంలో అజీమిస్ షాన్ జల్సా నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ముస్లిం మత పెద్దలు హఫీజో ద్దీన్ పాషా, అహ్మద్ చావుస్ తెలిపారు. బుధవారం స్థానిక ఉస్మానియా మసీదులో జల్సా పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జల్సా కు గుజరాత్ కు చెందిన మత పెద్దలు మౌలానా సలావుద్దీన్ సైఫీ హాజరౌతున్నట్లు తెలిపారు. 19వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ జల్సా కొనసాగుతుందని చెప్పారు.జిల్లాలోని పలు ప్రాంతాల ముస్లిం సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై జల్సా ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా కమిటీ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, అంజాద్, బాబా, తౌఫిక్, కమిటీ సభ్యులు మొహమ్మద్ రఫీక్, హాఫిజ్ అబ్దుల్ మన్నాన్, మార్కాజ్ పాషా, షఫీ, రైస్, జుబేర్, సాదిక్, షరీఫ్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# గాయపడిన హామాలి కార్మికుని ఆదుకోవాలి

**సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం డిమాండ్**

రామన్నపేట, మే 15(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన తరాల నరసింహ హామాలి పని చేస్తున్న క్రమంలో ప్రమాషత్తు లారి పై నుండి కింద పడడంతోహా హొటిలమైన గాయంతో ప్రాణపాయం తప్పిందని ప్రభుత్వం వెంటనే గాయపడిన హామాలి కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాలని , భవన కార్మికుల కు మాదిరిగా హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కక్కిరేణి గ్రామంలో గాయపడిన హమాలీ కార్మికుడు తరాల నరసింహ కుటుంబాన్ని సిఐటియు రామన్నపేట మండల కమిటీ బృందంతో సందర్శించి పరామర్శించిన అనంతరంమాట్లాడుతూ.. ఐకెపి సెంటర్లో పని చేస్తూ గాయపడిన తరాల నరసింహ వైద్య ఖర్చులను తను కోరుకునే వరకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎమ్మార్వోహావెలుగు ఆఫీసు సిసిహవినతిపత్రం ఇచ్చిన ఇంతవరకు స్పందన లేదని దీనిపై స్పందించకుంటే త్వరలో జిల్లా కలెక్టర్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.హాఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు , వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మేడమైన శ్రీనివాస్ , వేముల సైదులు ,వల్లమల్ల నరసింహ , చెన్నబోయిన సత్యనారాయణ , కన్నెబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి నిత్య అన్నదాన సత్ర నిర్మాణ కమిటీ కార్యదర్శిగా మామిడి రామారావు

కోదాడ టౌన్ మే 15 (ప్రజా జ్యోతి): మట్టపల్లి కుమ్మరి నిత్య అన్నదాన సత్ర నిర్మాణ కమిటీ కార్యదర్శిగా మామిడి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి నిత్య అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో కుమ్మరి సత్రంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాత కమిటీని రద్దుచేసి కొత్త కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా గొట్టం సంజీవరావు ఎన్నిక చేసారని తెలిపారు. కుమ్మర సత్రం అభివృద్ధి కోసం కుల సంఘాన్ని చైతన్య పరుస్తూ అందరినీ కలుపుకొని వెళతామని , కమిటీ సహాయంతో అభివృద్ధి చేస్తామని ఆయన తెలియజేశారు.



# పట్టభద్రుల సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి

హాలియా,మే15(ప్రజా జ్యోతి): ఖమ్మం నల్లగొండ వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలో భాగంగా గురువారం హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో నిర్వహించనున్న సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.ఇట్టి సమావేశానికి పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశానికి పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



# సర్పంచ్ ఎన్నికలపై బిఆర్ఎస్ సమీక్ష సమావేశం

పెన్ పహాడ్ ప్రతినిధి, మే 15, (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో బుధవారం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జడ వీరయ్య అధ్యక్షతన భారీగా కార్యకర్తలు నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, తురక భద్రయ్య, గుగ్గిళ్ళ సోమయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలే లక్ష్యంగా రిజర్వేషన్ ఏదైనా అందరం కలిసికట్టుగా పార్టీ ప్రకటించిన అభ్యర్థి విజయం కోసం పనిచేయాలని, బిఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా అందరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి కొండమల్లేపల్లి మండల ఎంపీపీ**

కొండ మల్లేపల్లి, మే 15, ప్రజా జ్యోతి: ఈ నెల 27 వ తేదీన జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నేడు ఉదయం 10:00 గంటలకు దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు లో గల పీపీఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మరియు ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొంటారు.కావున కొండమల్లేపల్లి మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, పట్టభద్రులు,తీన్మార్ మల్లన్న అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి అని కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# కారు ఢీకొని వృద్ధుడు మృతి

మిర్యాలగూడ, మే 15, ( ప్రజా జ్యోతి ): కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో బుధవారం జరిగింది. రూరల్ ఎస్సై కే నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణం లోని వాసవి నగర్ కు చెందిన గౌరు మట్టయ్య (70) కొత్తగూడెం గ్రామంలోని దయానంద్ వృద్ధాశ్రమంలో కొంతకాలం గా ఉంటున్నారు.బుధవారం నిత్యవసర వస్తువులు తీసుకువచ్చేందుకు ఆశ్రమం నుండి బయటకు వచ్చిన మృతుడు రోడ్డు వెంట నడుచుకుంటూ వెళుతుండగా మిర్యాలగూడ నుండి దామరచర్ల వైపు వేగంగా వెళుతున్న కారు బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు గౌరు రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై తెలిపారు.